
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
ఆదివారం 27 జులై 2025 పేజీలు 8





### వీధివీధినా పారుతున్న
# బెల్ట్ మద్యం



- మామూళ్ళ మత్తులో అధికార మౌనం
- గ్రామాల్లో జోరుగా సాగుతున్న మద్యం అమ్మకాలు
- బడ్డీకొట్లు, కిరాణా, కిళ్ళీ షాపులే మద్యం ఏటిఎంలు
- నెలవారీ ముడుపుల "మత్తు"లో అధికారుల మౌనం
- అసహనం, ఆవేదన వ్యక్తం చేస్తున్న మండల ప్రజానీకం

(గుడ్లవల్లేరు మేజర్ న్యూస్)

**ఎనీ టైం మద్యం :** గుడ్లవల్లేరు మండలంలో మద్యం ఏరులై పారుతోంది. గ్రామాల్లో, మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో బెల్ట్ షాపుల జోరు ఎక్కువైంది. వీధివీధినా బడ్డీ కొట్లు, కిళ్ళీ, కిరాణా, డ్రింక్స్ షాపులు 24x7 ఎనీ టైమ్ మద్యం సేవలు అందిస్తున్నాయి. కొంతమంది బైకులు, స్కూటర్లపై డోర్ డెలివరీ సేవలు అందుబాటులోకి తెచ్చారు. పరిమిత స్థాయిలో అమ్మాల్సిన వైన్స్ షాప్స్ కేసుల లెక్కన బెల్ట్ షాపులకు తరలిం చేస్తూ, మేం చూసుకుంటాం అనే భరోసానుయిస్తున్నాయి. వైన్స్ షాపులు బాటిల్ పై 10 నుండి 30, బెల్ట్ షాపులు బాటిల్ పై 2

### గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే
## విజయవాడ ప్రజలకు ఇబ్బందులు



డ్రెయిన్ల ఆక్రమణలను తొలగించాలని మంత్రి నారాయణ ఆదేశాలు 2



## తృప్తి క్యాంటీన్లు ప్రారంభం 2

- తృప్తి క్యాంటీన్లలో డ్వాక్రా మహిళలచే రుచికరమైన ఆహారం
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్



### రోడ్లు, తాగునీటి
## సమస్యల పరిష్కారానికి కృషి

అంగులూరులో రూ.32 లక్షలతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎంపీ వల్లభనేని బాలసౌరి

గ్రామ పర్యటనలో ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికిన ప్రజలు 7లో..

### శిశు వికాస ప్రగతి సూచికలపై
# దృష్టిపెట్టండి



- చిన్నారుల క్షేమంతో పాటు సంక్షేమమూ కీలకం
- మిషన్ వాత్సల్యను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా, మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న ప్రయాణంలో శిశు వికాస కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై దృష్టిసారిం చాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్యపై సమన్వయ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగ తిపై సమా వేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంర క్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## వీధివీధినా పారుతున్న బెల్ట్ మద్యం

30 నుండి 50 రూపాయలు అధికధరకు అమ్మకాలు సాగిస్తున్నాయి. బెల్ట్ జోరు అధికమై గ్రామాలు మద్యం మత్తులో జోగుతున్నాయి.


**స్పందించని పోలీస్, ఎక్సైజ్ :** బెల్ట్ షాపుల జోరు ఎక్కువైనా పోలీస్, ఎక్సైజ్ శాఖలు కన్నెత్తి చూడడం లేదని గ్రామాల్లో వాపోతున్నారు. వైన్స్, బెల్ట్ షాపులిచ్చే నెలవారీ వసూళ్ళతో బెల్ట్ షాపుల సహకార వ్యవస్థలయ్యాయన్న ఆరోపణలు చేస్తున్నారు. వైన్స్ షాపుల్లో దొరకని బ్రాండ్ల మద్యం బెల్ట్ షాపుల్లో లభిస్తున్నా పట్టనట్లు ఉంటున్నారంటున్నారు. అక్రమ మద్యం అరికట్టండి, బెల్ట్ షాపుల తోలుతీయండి అంటూ సాక్షాత్తు సిఎం, డిప్యూటీ సిఎం, హోం, డిజిపిలు హెచ్చరిస్తున్నా బేఖాతరు చేస్తున్నారంటున్నారు. అవగాహనా సదస్సులంటూ తూతూ మంత్రపు ప్రదర్శనలిస్తూ హడావుడి చేస్తూ, ఒకరిద్దరిపై కేసులు పెట్టి దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అలాగే మద్యం అధిక ధరలకు అమ్ముతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు.

**ప్రజానీకం ఆవేదన, అసహనం :** బెల్ట్ షాపుల జోరుతో మద్యం ఏరులై పారుతుండడంతో గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. దీంతో మద్యం సేవించిన మత్తులో గ్రామాల్లో, కుటుంబాల్లో అనేక గొడవలు జరుగుతున్నాయి. సంసారాలు ఛిద్రం అవుతుండడంపై మహిళలు ఆవేదన చెందుతున్నారు. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్న పోలీస్, ఎక్సైజ్ శాఖలపై మండల ప్రజానీకంలో అసహనం వ్యక్తం అవుతోంది. ప్రజాప్రతినిధులు, జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు.

## శిశు వికాస ప్రగతి సూచికలపై దృష్టిపెట్టండి

ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసంధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భావితరాలను మీ చేతిలో పెట్టామని.. వారి సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ఎత్తుకు తగిన బరువు, పూర్వ ప్రాథమిక విద్య, శారీరక-మానసిక ఆరోగ్యం వంటివాటిపై దృష్టిపెట్టాలని ఇందుకు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కీలకమన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న, అవసరాలుగల చిన్నారుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్యను అమలుచేస్తున్నాయని.. 2023-24 నుంచి 2024-25 వరకు తల్లి లేదా తండ్రి లేని, తల్లిదండ్రులు లేని 18 ఏళ్లలోపు 551 మంది బాలబాలికలకు ఈ పథకం ద్వారా నెలకు రూ. 4 వేలు చొప్పున దాదాపు రూ. 2.73 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఏర్పాటుచేసిన చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీలు క్రియాశీలంగా పనిచేసేలా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహాలు, పోక్సో, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాలు ద్వారా నాణ్యమైన పారదర్శకమైన సేవలందించాలని, రెస్క్యూ చేసిన బాలబాలికలను జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్-2015 ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి వారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించాలని సూచించారు. ప్రతి నెలా సమన్వయ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడంలోనూ, బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జువైనెల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ సువార్త, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, డీపీవోలు సత్యవతి, జ్యోతి, సీడబ్ల్యూసీ సభ్యులు రవి భార్గవ్, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, బాలల కేంద్రాల ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

# పంజా సెంటర్‌లో తృప్తి క్యాంటీన్లు ప్రారంభం




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు 'తృప్తి' క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీన్లను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000-15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీన్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీన్ల మాదిరిగా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75% డ్వాక్రా మహిళలు, 25% సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం కంటెయినర్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరోక్షంగా మరికొందరికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు. వంట చేయడం, నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అందిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆహారాన్ని తనిఖీ చేసి సూచనలు ఇస్తారన్నారు.. వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీన్లను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. కస్టమర్లకు సంతృప్తి కలిగేలా ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ క్యాంటీన్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు చేస్తారన్నారు. సారా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్టనర్ జే. సాయినాథ్ వీటి నిర్వహణా బాధ్యతలు చూస్తారన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి ఉండాలనే ముఖ్యమంత్రి కార్యాచరణకు అనుగుణంగా తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. 30,000 మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఫుడ్ సెక్టార్ లో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. తృప్తి క్యాంటీన్ల ప్రారంభంతో డ్వాక్రా మహిళలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారన్నారని, వారు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్ఎమ్ మాట్లాడుతూ నగరంలో 11 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయని, వీటికి అనుగుణంగా డ్వాక్రా మహిళలతో నేడు తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీన్లలో రకరకాల ఫుడ్ ఐటెమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీటిని తీసుకొస్తున్నమన్నారు. నగరంలో ఇంకా రెండు తృప్తి క్యాంటీన్లు రాబోతున్నాయన్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అందించిన రూ. 10,88,550 లోన్ చెక్ ను డ్వాక్రా మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రీజినల్ మేనేజర్ హర్జిత్ సింగ్, డ్వాక్రా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ములగపాటి బాబు మృతి టీడీపీకి తీరని లోటు



**ఎ.కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్త ములగపాటి బాబు (32) మృతి పార్టీకి తీరని లోటని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. చీమలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసం వుండే ములగపాటి బాబు జ్వరంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. బాబు భౌతిక కాయం పై ఎంపీ కేశినేని శివనాథ్ తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఘన నివాళుల అర్పించారు. ములగపాటి బాబు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయాల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ బాబు టీడీపీ కి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.

బాబు కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కొండెపాటి సుబ్బారావు, మండలపార్టీ అధ్యక్షుడు పీక్లా నాయక్, ఉపాధ్యక్షుడు వేమలకొండసాంబ శివరావు, టీడీపీ సీనియర్ నాయకులు గడ్డి కృష్ణా రెడ్డి, అలవాల రమేష్ రెడ్డి, న్యాయంపల్లి రామకృష్ణ, మొర్ల తిరుపతి రావు, బెజవాడ శంకర్, షేక్ కరిముల్లా, జంగా స్టాలిన్, జంగా కిషోర్, మేకల జాన్ పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడ ప్రజలకు ఇబ్బందులు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల విజయవాడ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు..నగరంలో డ్రెయిన్ల నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం మధ్యలో నిలిపివేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అనేక సమస్యలు వస్తున్నాయన్నారు.విజయవాడ నగరంలో అవుట్ ఫాల్ డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.అవుట్ ఫాల్ డ్రెయిన్ల ఆక్రమణలతో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు మంత్రి..డ్రెయిన్లను ఆక్రమించడంలో వర్షపు నీరు నిల్వ ఉండిపోయి సమస్యలు వస్తున్నాయని అన్నారు..డ్రెయిన్ల ఆక్రమణలను వెంటనే మార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు...శనివారం విజయవాడ లో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన చేసారు. శనివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు మంత్రి.గుణదల పుల్లేటికట్ట,దర్శిపేట,పకీరు గూడెంలో అవుట్ ఫాల్ డ్రెయిన్లు,బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ దిగువన వర్షం నీరు నిల్వ ఉండే ప్రాంతాలతో పాటు ఆటోనగర్ లోని వీఎంసీ శాటిలైట్ స్టేషన్ ను మంత్రి నారాయణ పరిశీలించారు...కొన్ని చోట్ల డ్రెయిన్లు వెడల్పుగా ఉండగా...మరికొన్ని చోట్ల ఇరుకుగా ఉండటంపై అధికారులను వివరణ అడిగారు మంత్రి..మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ప్రహరీగోడలను అవుట్ ఫాల్ డ్రెయిన్ల ను ఆక్రమించి నిర్మించడాన్ని గుర్తించారు..అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రవాహానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని వీఎంసీ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసారు. విజయవాడ సిటీలో వర్షపు నీరు బయటికి వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణానికి 2014 -19 మధ్య కాలంలో 500 కోట్లతో పనులు ప్రారంభించి 55 శాతం పూర్తిచేసామన్నారు...అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రారంభించాం.ఆ పనులను నిలిపేసింది...దీంతో వర్షపు నీరు సిటీలో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుంది..మరోవైపు చాలాచోట్ల డ్రెయిన్లు ఆక్రమణకు గురయ్యాయి...10 అడుగులు ఉండాల్సిన చోట డ్రెయిన్లు 2 అడుగులు మాత్రమే ఉన్నాయి..ఇలాగైతే నీరు బయటకు ఎలా వెళ్తుందన్నారు మంత్రి...అందుకే ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రెయిన్లు వెడల్పు చేయాలని కమిషనర్ ను ఆదేశించాను...ఆక్రమణలు ఉన్న చోట స్థానిక ప్రజాప్రతినిధులు వారితో మాట్లాడతారు..ఎవరైనా ఇళ్లు కోల్పోతుంటే వారికి టిడ్కో ఇళ్లు కేటాయిస్తాం..పేదలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదని...కానీ ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.వీఎంసీ,సీఆర్డీయే నిధులతో విజయవాడలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు చేస్తామన్న మంత్రి....సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి నారాయణ తెలిపారు...

**బుడమేరు ఆక్రమణలపై త్వరలో నిర్ణయం..**

బుడమేరు ఆక్రమణల పై ఇరిగేషన్ శాఖ సాంకేతిక కమిటీ నియమించిందని...ఆ కమిటీ త్వరలో నివేదిక ఇస్తుందన్నారు..అయితే బుడమేరు ను వెడల్పు చేయడమా....లేక గట్లు ఎత్తు పెంచడమా అనే దానిపై కూడా టెక్నికల్ కమిటీ పరిశీలిస్తుందన్నారు...విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మంత్రి నారాయణ విజయవాడ పర్యటనలో ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్,విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర,వీఎంసీ చీఫ్ ఇంజినీర్ శ్రీనాథ్ రెడ్డి,ఇతర ఇంజినీర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో మొదటి ఇంటర్‌కాంటినెంటల్ కార్డియాక్ రోబోటిక్ సర్జరీ విజయవంతం



**విజయవాడ, జూలై 25, మేజర్ న్యూస్ :** ప్రపంచ వైద్య రంగంలో ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో నిర్వహించిన సొసైటీ ఆఫ్ రోబోటిక్ సర్జరీ వార్షిక సమావేశంలో స్వదేశీగా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా రెండు క్లిష్టమైన ఇంటర్‌కాంటినెంటల్ రోబోటిక్ టెలీ సర్జరీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలు దాదాపు పది వేల కిలోమీటర్ల దూరం ఉన్న రెండు దేశాల వైద్య బృందాలను అనుసంధానించాయి. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్ లో ఉన్న ఐఆర్సీఏడీ ప్రధాన కేంద్రం నుంచి భారత్‌లోని ఇండోర్లో ఉన్న శ్రీ అరబిందో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఐఆర్సీఏడీ నేషనల్ సెంటర్ కు నిర్వహించిన ఈ ఇంటర్‌కాంటినెంటల్ టెలీ సర్జరీలు ఎస్ఎస్ఐ మంత్ర వ్యవస్థ కచ్చితమైన శస్త్రచికిత్సను ఖండాంతరాల్లో అందించగల శక్తిని నిరూపించాయి. మొదటి శస్త్రచికిత్సగా గ్యాస్ట్రిక్ బైపాస్ ను, ఐఆర్సీఏడీ ఇండియా అధ్యక్షుడు, మోహక్ బేరియాట్రిక్స్ అండ్ రోబోటిక్స్ (ఇండోర్) వ్యవస్థాపకుడు డాక్టర్ మోహిత్ భండారి సుమారు 44 నిమిషాల్లో పూర్తి చేశారు. రెండో శస్త్రచికిత్సగా రోబోటిక్ ఏట్రియల్ సెప్టల్ డెఫెక్ట్ క్లోజర్ ని, ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రత్యక్ష టెలీ శస్త్రచికిత్సను ప్రఖ్యాత రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ హుసామ్ హెచ్ బల్కీ మోడరేట్ చేశారు. ఆయన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ మినిమలీ ఇన్వేసివ్ కార్డియోథొరాసిక్ సర్జరీ అధ్యక్షుడిగా, యూనివర్శిటీ ఆఫ్ చికాగో మెడిసిన్‌లో ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీగా, రోబోటిక్, మినిమలీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు.



## కలంకారీ కార్మికులకు
# నిత్యావసరాలు పంపిణీ

**పెడన,మేజర్ న్యూస్ :** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పట్టణంలో కొంతమంది కలంకారీ కార్మికులకు పూర్తిగా పనులు స్తంభించడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తన దృష్టికి రావడంతో తన వద్ద పనిచేస్తున్న కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని ప్రముఖ కలంకారి వ్యాపారవేత్త హేమలత కలంకారీ ఫ్యాబ్రిక్స్ అధినేత మెట్ల దుర్గా నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు తన నివాసంలో సుమారు వందమంది కార్మికులకు నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైసీపీ కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాదు గరిక ముక్కు చంద్రబాబు మున్సిపల్ కమిషనర్ ఎల్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గా నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల వల్లే నేడు ఈ స్థితిలో ఉన్నామని అటువంటి కార్మికులు పస్తులతో ఉండకూడదని తన వద్ద ఉన్న సుమారు వందమంది కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ వైసిపి కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ చేతుల మీదగా అందించామని అన్నారు. అనంతరం కటకం మాట్లాడుతూ తన వద్ద పనిచేస్తున్న కార్మికులకు సహృదయంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన దుర్గా నాగేశ్వరరావుని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కాకుండా కార్మికుల పట్ల మంచి ఆలోచనలతో దుర్గా నాగేశ్వరరావు చేస్తున్న పనులు అభినందనీయమన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కార్మికులకు ప్రత్యేకమైన యూనిఫారాలు లాంటివి ఇచ్చి వారి అభివృద్ధికి ఇటువంటి పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలంకారీ కార్మికులు తదితరులు ఉన్నారు.



## పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ పదవి
## ఎస్సీ మహిళకే ఇవ్వాలి : సిపిఎం పార్టీ డిమాండ్

**జగ్గయ్యపేట: జులై 26 మేజర్ న్యూస్ :** హైకోర్టు తీర్పు ప్రకారం జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ పదవి ఎస్ సి మహిళ కే ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్, పట్టణ, మండల కార్యదర్శి ఎస్.నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని డివిఆర్ నగర్ లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని మొదట ఎస్సీ మహిళకి కేటాయించగా స్థానిక ప్రజాప్రతినిధులు అడ్డదారిలో ఓసి కి ఇవ్వాలని చూడడాన్ని సిపిఎం తప్పు పడుతుందన్నారు. ఎస్సీ మహిళకు కేటాయించాల్సి ఉండగా స్థానిక ప్రజాప్రతినిధులు ఓసి కేటాయించగా ఎస్సీలు హైకోర్టుకి వెళ్ళటంతో హైకోర్టు ఎస్సీ మహిళకే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వాలని తీర్పుని ఇవ్వడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం, అధినాయకులు ఎస్సీ మహిళకు కేటాయించిన మార్కెట్ యార్డ్ ను వెంటనే ఎస్సీ మహిళలను మార్కెట్ యార్డ్ చైర్మన్ నియమించాలని కోరారు. హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఓసీలకు కట్టబెట్టడానికి ఇప్పటికీ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని వ్యవసాయ మార్కెట్ యార్డ్ పదవిని ఎస్సీ మహిళకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కోట కృష్ణ, సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ గౌస్ మియా, కోట రవి కుమార్, డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు ఆగస్టు ఒకటి,రెండు తేదీలలో జగ్గయ్యపేట పట్టణంలో జరుగుతున్నాయని సుదీర్ఘకాలం అనంతరం 43 సంవత్సరాల క్రితం మహాసభలో జరిగి నేడు అదే ప్రాంతంలో మహాసభలు జరుగుతున్నాయని ఈ సభలు జయప్రదం చేయాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ సిపిఐ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఏ కొండూరులో సిపిఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు తో కలిసి మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుండి అనేకమైన కుట్ర కేసులు,నిర్బంధాలు ఎదుర్కొందని రైతులు, కార్మికులు,విద్యార్థులు, యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలకు అండదండలు అందిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నేటికీ పోరాటం చేస్తూ ఎర్రజెండా అజరామరంగా వెలుగొందుతుందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండదండలందిస్తూ విజయాలు సాధించి పేదల పక్షాన పోరాడుతుందని జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహించి నేడు జగ్గయ్యపేటలో కమ్యూనిస్టు పార్టీ మహాసభలు జరుగుతున్నాయని ఒకటో తేదీ



శుక్రవారం 10 గంటలకు ప్రదర్శన అనంతరం బలుసుపాడు రోడ్డులో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ, సిపి ఐ జాతీయ వర్గసభ్యులు కామ్రేడ్ అక్కినేని వనిజ,సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దోనేపూడి శంకర్, ఇంకా జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు,. సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, సిపిఐ మండల కమిటీ సభ్యులు తేళ్లూరి సంగీతరావు, భీమాల వెంకటేశ్వరరావు, సెల్వ రాజు,బి. తిరుపతిరావు, బాలస్వామి, దుర్గారావు, పాస్టర్ ఆదామ్,. డి దేవదాస్, ఏ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## 33 /11 కె.విసబ్ స్టేషన్‌లో ప్రొటెక్షన్ టీం మెయింటినెన్స్


**నాగాయలంక జూలై 26 మేజర్ న్యూస్ :** ప్రొటెక్షన్ టీం విజయవాడ అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కిషోర్ కుమార్ నాగాయలంక ఆపరేషన్ ఏ.డి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆపరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ జి వెంకటరాజు సాంకేతిక నిపుణులు, విద్యుత్ శాఖ సి.పి.డి.సి.ఎల్. నాగాయలంక మండల పరిధిలో విధులు నిర్వహించు సిబ్బంది సబ్ స్టేషన్ ఆవరణలో కేబుల్స్ ఇన్సులేటర్స్ ఎర్త్ పైప్స్ పనితీరును పరిశీలించి ముందస్తు చర్యలలో బాగంగా వర్షాకాలములో విధ్యుత్ వినియోగదారులు ఇబ్బందులు కలుగకుండా సరి చేశారు.

## హవేలీ ముత్యాలంపాడులో సుపరిపాలన తొలి అడుగు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని హెచ్ ముత్యాలంపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా హెచ్ ముత్యాలంపాడు గ్రామంలో శనివారం గడపగడపకు వెళ్లి, కూటమి ప్రభుత్వం ఏర్పడినాక సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా వేసిన తొలి అడుగులుతల్లికి వందనం, రాబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకుని సూపర్ సిక్స్ అమలు దిశగా పరుగులు పెడుతున్న కూటమి ప్రభుత్వ విజయాలను వివరించారు రాబోయే రోజుల్లో అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 45 ఏళ్లు దాటిన బీసీ ఎస్సీ ఎస్టీ వారికి నాలుగు వేల పెన్షన్ వంటి ఎన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేస్తుందని భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పజూరు రవికుమార్ (వెంకయ్య), లంక రామకృష్ణ వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు చల్లా బలరాం,బూత్ కన్వీనర్ సరిపల్లి నాగమల్లేశ్వరరావు, మునీందర్ రావు, చల్లా సాంబశివరావు మిక్కిలి రవి,సుబ్బారావు, పొనుగుమాట బాబురావు, చందా కొండ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్



**నందిగామ, జులై 26, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్‌లో నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా నూతనముగా నియమితులైన అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అమ్మినేని జ్వాలా ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్వాలా ప్రసాద్ నాకు వచ్చిన పదవి అలంకారప్రాయంగా కాకుండా రైతులకు న్యాయం జరిగేటట్టు కృషి చేస్తానని తెలిపారు. రైతు సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని, జిల్లా అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, నెట్టెం రఘురాం, ప్రభుత్వ విప్ సోదరి తంగిరాల సౌమ్య, సోదరులు మాజీ ఎమ్మెల్సీ అమ్మినేని రామకృష్ణకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు, టీడీపీ నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, చిరుమామిళ్ల సుబ్బారావు, అలీ పాషా, షబ్బీర్,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలని, కార్గిల్ యుద్ధంలో పని చేసిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్, మానవత శాఖ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో సేవలందించిన ఆర్టీసీ డిఎం పెద్దిరాజును ఘనంగా సత్కరించారు. సన్ స్టార్ స్కూల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబా ప్రసాద్ మాట్లాడుతూ 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ఎందరో తమ ప్రాణాలను దేశమాత కోసం పణంగా పెట్టారన్నారు.మచిలీపట్నం ఆర్టీసీ డిఎం, మాజీ ఎయిర్ ఫోర్స్ అధికారి పెద్దిరాజులు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో జరిగిన సంఘటనలను వివరించారు. భారతీయ సైనికులు ఆనాడు వీరోచితంగా పోరాడమన్నారు. ఎయిర్ ఫోర్సులో తాను పనిచేశానన్నారు. ఆగస్టు 15 లోపు పేదలకు,హాస్టళ్లకు బియ్యం, పప్పు పంపిణీ చేస్తామన్నారు. మానవతా సంస్థ మచిలీపట్నం అధ్యక్షుడు జి కిషోర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం కు కార్యదర్శి హాసింబేగ్, జిల్లా కమిటీ కో చైర్మన్ ముదిగొండ శాస్త్రి, ఆదిత్య, వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అన్నదానానికి విరాళం



**జగ్గయ్యపేట, జులై 26, మేజర్ న్యూస్:** మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకమునకు ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు వాస్తవ్యులు అడ్డాడ ఆంజనేయులు,నాగమణి దంపతులు 1,00,116 రూపాయలు అందజేసి నారు.వారికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి నూతక్కి వెంకట సాంబశివరావు శ్రీ స్వామివారి ప్రసాదములు, శేష వస్త్రములు అందజేయడం జరిగినది.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



**జగ్గయ్యపేట: జులై 26 మేజర్ న్యూస్ :** అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడ కు చెందిన డాన్ బాస్కో నవజీవన బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేముల అనిత ఆ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులకు లకు సైబర్ నేరాలు, వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఎన్టీఆర్ జిల్లా పలు గ్రామాలతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ అధికారులతో కలసి, తమ సంస్థ తరఫున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన డిజిటల్ పౌరులుగా ఉండేందుకు, సైబర్ నేరాలపై వివిధ రకాల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న ప్రస్తుతం కాలంలో వాటి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ కేటుగాళ్లు లక్కీ డ్రా,ఉచిత రీఛార్జ్, గిఫ్ట్ కూపన్లు వంటి తదితర ఉచిత డబ్బును పొందే మార్గాలను ఆశ చూపి, మన బ్యాంకులో డబ్బును కొల్ల గొడుతున్నారన్నారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి, నేరం జరిగిన గంటలోపే 1930 నెంబర్‌కు కాల్ చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఏడాదిపాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి





**గుడ్లవల్లేరు జులై 26 మేజర్ న్యూస్ :** ఏడాది కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు, త్రాగునీటి వ్యవస్థలు అభివృద్ధి చేయడమే కాక ప్రత్యేక దృష్టి పెట్టి రైతాంగ సమస్యలు పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని శనివారం ఉదయం ఎమ్మెల్యే రాము నిర్వహించారు.ఎమ్మెల్యే రాముకు వీధి వీధినా స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే రాము ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు అందచేశారు. సంక్షేమ పథకాలు అమలులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కూటమి ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో నూతన రోడ్లు వేసామనీ, త్రాగునీటి వ్యవస్థలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని ఇరిగేషన్, డ్రైనేజీ కాలువల్లో సమస్యలు పరిష్కరించి, ఆధునికరించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. ప్రధానంగా రైతాంగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,మండల టీడీపీ నాయకులు సాయన పుష్పావతి,పోలవరపు వెంకటరావు, కొడాలి రామరాజు, బొప్పన శివప్రసాద్, వెనిగళ్ళ నాగేశ్వరరావు,కాగిత నరేంద్ర, దివ్య చౌదరి, అంగలూరు గ్రామ టీడీపీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అనగానీ లీలా కృష్ణ, బుర్ర ధన కోటేశ్వరరావు, పెద్దిబోయిన లక్ష్మీనరసింహరాజు, త్రిపురనేని కృష్ణ కిషోర్, వెంకటేశ్వరరావు, బ్రహ్మేశ్వరరావు, పంది సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధ సన్నివేశాలు జీవితంలో మరువలేనివి...

### ఆర్టీసీ డిపో మేనేజర్ టీ పెద్దిరాజులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారతీయ సైన్యంలో 20 సంవత్సరాలు చేసిన పదవి తన జీవితంలో తీపి గుర్తులు అని కార్గిల్ యుద్ధంలో గ్వాలియర్లో చేసిన బాధ్యతలు తనకు తీపి గుర్తులు అని మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. పెద్దిరాజులు అన్నారు కార్గిల్ విజయ దినోత్సవం పురస్కరించుకుని మచిలీపట్నం చెందిన పుర ప్రముఖులు శనివారం డిఎం పెద్దిరాజులు ను సన్మానించారు ఈ సందర్భంగా పెద్దిరాజులు మాట్లాడుతూ సైనికులు యొక్క విలువలు దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారత దేశంలో ఎక్కువగా ఉన్నాయని దేశ సంరక్షణలో ఆర్మీ నేవీ ఎయిర్ఫోర్స్ సేవలు మరువలేని అని అన్నారు తన వివాహం జరిగిన మూడు నెలలకే కార్గిల్ యుద్ధంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. తాను చేసిన సేవలకు "వుస్తాద్" అనే అవార్డును కూడా ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. దేశ సేవలో 20 సంవత్సరాలు పని చేసిన పెద్దిరాజులు తన పదవికి వన్నె తెచ్చే విధంగా మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేయటం అభినందనీయమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. దేశ సేవకై యువత ముందుకు రావాలని బాలాజీ అన్నారు. భార్య బిడ్డలను వదిలి మంచుకొండల్లో భారతీయుల కోసం భారతదేశం కోసం నిరంతరం విధి నిర్వహణలో ఉన్న వీరులకు అందరూ రుణపడి ఉంటారని అమరవీరులకు జోహార్లు అర్పించాలని బాలాజీ అన్నారు. భారతరంగణి కన్వీనర్ భవిష్య మాట్లాడుతూ పెద్దిరాజులు దేశ సేవలోనే కాకుండా మచిలీపట్నంలో ఆధ్యాత్మిక సాహిత్య కళా రంగాలలో పాల్గొంటూ అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండాలని అన్నారు. సామాజిక కార్యకర్త పివి ఫణి కుమార్ మాట్లాడుతూ పదవికే వన్నె తెచ్చే విధంగా టీ. పెద్దిరాజులు విధి నిర్వహణ కొనసాగిస్తూ మచిలీపట్నం ఆర్టీసీని ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నోబెల్ కాలేజీ విశ్రాంత అధ్యాపకులు న్యాయవాది మద్దాల సువర్ణ రాజు అరిశేపల్లి సొసైటీ విశ్రాంతి సీఈవో మల్లంపల్లి రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం వేలమంది ప్రాణాలు కాపాడింది

### అత్యవసర వైద్యచికిత్సలు అవసరమైన వారికి ప్రభుత్వసాయం ఎంతో ఉపయోగపడుతోంది

### ఆపత్కాలంలో మనకు అండగా నిలిచే ముఖ్యమంత్రి ఉండటం ప్రజలకు వరం

### గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఇప్పటికే వేలమంది ప్రాణాలు కాపాడిందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తెలిపారు. శనివారం కానూరు సచివాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ఆయన లబ్ధిదారులకు అందించారు. ముగ్గురు లబ్ధిదారులకు రూ.1.22 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేసిన గోపు సత్యనారాయణ లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు.తీవ్రమైన జబ్బులు ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం.ఆర్.ఎఫ్ సాయం కొత్త వెలుగులు నింపుతోందని ఆయన చెప్పారు. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల్లోని వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్న కూటమిప్రభుత్వంపై ప్రజలు చెక్కుచెదరని విశ్వాసంతో ఉండాలని గోపు సూచించారు. చంద్రబాబు ఆపత్కాలంలో సదా ప్రజలవెన్నంటి నిలుస్తున్నారని,అటువంటి నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మనందరికి వరమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ దివి మహేష్, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ,మోకా రాజు, తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మందుల కొరత వల్ల పశువుల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో నెలకొని ఉన్న సమస్యల నివారణ కోసం పశుసంవర్థక శాఖ అధికారి నరసింహులకు, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం శనివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో సిబ్బంది,మందుల కొరత వల్ల పశువుల యజమానులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వైద్యులు మందులను బయట కొనుక్కోవాల్సిందిగా సూచించడం ఏమిటని ప్రశ్నించారు. కృష్ణాజిల్లాకి మచిలీపట్నం ముఖ్య కేంద్రం అయినప్పటికీ కుక్కలు, పిల్లులు మొదలగు మూగ జీవాలకు సరైన వైద్య సౌకర్యాలు అందుబాటులో లేవని, కాబట్టి గన్నవరం పశువుల ఆస్పత్రిలో సంప్రదించవలసిందిగా వైద్యులు తెలియజేయడం ఎంతవరకు సబబన్నారు. సంబంధిత వైద్యులు మందుల దుకాణదారులు ఏర్పాటు చేసిన క్లినిక్ లలో వైద్యం చేయడానికి ఉత్సాహం కనబరుస్తున్నారని తెలిపారు. అలాగే లేబరేటరీ పరీక్షలు అందుబాటులో లేకపోవడంతో రోగ నిర్ధారణ చేయడంలో వైద్యులు విఫలం అవుతున్నారని ఆరోపించారు.

సంచార వ్యాధుల జాడ కానరావడం లేదన్నారు. టీకాలు, మందులు అందుబాటులో లేకపోవడంతో,రైతులు వేలకు వేలు సొమ్మును ఖర్చుపెట్టి బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. మూగ జీవాల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి పైన తెలిపిన సమస్యలను నివారణ దిశగా చర్యలు చేపట్టాలని జాయింట్ డైరెక్టర్ నరసింహులు కు బీ.సీ సంక్షేమ సంఘం తరఫున వినతి పత్రం సమర్పించినట్లుగా సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగి శివ, నిక్కు రాధాకృష్ణ, కొండేటి మోహన్, భోగి రెడ్డి సుభాని, ధనికొండ చిన్ని, సుబ్బు, బచ్చుల సుబ్రమణ్యం, బెల్లంకొండ రవి, పి. సాంబశివ, బోయిన రమేష్, ఎం. గోపి తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు మరో అడుగు... కోయ రాంబ్రహ్మం చౌదరి విరాళం



**నందిగామ, జులై 26, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన కోయ రాంబ్రహ్మం చౌదరి (చిన్న బాబు) సామాజిక సేవలో తన వంతు కృషి చేస్తూ మరోసారి హృదయవంతమైన చర్యకు పూనుకున్నారు. నందిగామలోని గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో షెడ్ల నిర్మాణం కోసం ఆయన శనివారం నాడు ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య కోయ రాంబ్రహ్మం చౌదరి ఈ ఉదార సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి షెడ్ల నిర్మాణం ద్వారా రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని, ఇటువంటి విరాళాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని ఆమె కొనియాడారు. కోయ రాంబ్రహ్మం చౌదరి ఈ చర్య స్థానిక సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని, ఇతరులను కూడా సామాజిక సేవలో పాల్గొనేలా ప్రేరేపిస్తుందని ఆమె అన్నారు. కోయ రాంబ్రహ్మం చౌదరి మాట్లాడుతూ, నందిగామ పట్టణ ప్రజల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా స్థానికులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఈ చిన్న ప్రయత్నం ద్వారా సమాజానికి ఏదో ఒక విధంగా సహాయపడగలిగితే తనకు ఆనందంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నందిగామ పట్టణంలో సామాజిక సేవకు ఒక కొత్త అధ్యాయాన్ని జోడించింది. కోయ రాంబ్రహ్మం చౌదరి ఈ విరాళం ద్వారా ఆసుపత్రిలో షెడ్ల నిర్మాణం వేగవంతం కానుంది, ఇది రోగులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించనుంది. స్థానికులు కూడా ఈ చర్యను స్వాగతిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత పెరగాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ గవర్నమెంట్ టివిఆర్ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, స్థానిక కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలలో అత్యంత ప్రతిష్టాత్మకమైనది త్రిబుల్ ఐటీ




**జగ్గయ్యపేట: జులై 26 మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో అత్యంత ప్రతిష్టాత్మకమైనది " పేద విద్యార్థులకు త్రిబుల్ ఐటీ " అని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల ప్రకటించిన ట్రిపుల్ ఐటీ-2025-26 ప్రవేశ ఫలితాలలో ఎన్సిసి క్వాటాలో ఒంగోలు క్యాంపస్ ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని అంభోజి స్పందన ను సత్కరించుటకు శనివారం విజ్ఞాన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలు ట్రిపుల్ ఐటీ ద్వారా ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, అంబోజి స్పందన పేద కుటుంబంలో జన్మించినప్పటికీ కష్టపడి చదివి ఈ ఘనత సాధించిందని, దానికి తోడు తమ పాఠశాల ఉన్న ఎన్.సి.సి. మరింత తోడ్పడిందని, ఇకముందు కూడా అదే పట్టుదల కలిగి ఉన్నత శిఖరాలకు చేరాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని కోరుతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఘనత సాధించిన స్పందనను మెమెంటో, శాలువాతో సత్కరించారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధా రాణి మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ స్థాపించిన నాటి నుండి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తమ పాఠశాల విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధిస్తున్నారని, ఇప్పటి వరకు మరే ఇతర విద్యా సంస్థ సాధించనన్ని ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించటం తమకెంతో గర్వకారణమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలెక్స్ జోసఫ్, ఎన్సిసి ఆఫీసర్ పి.శ్రీనివాసరెడ్డి, ఎన్సిసి కేర్ టేకర్ కె.గురవయ్య ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**నందిగామ, జూలై 26, మేజర్ న్యూస్:** పట్టణం, కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి నియోజకవర్గంలోని 36 మంది లబ్ధిదారులకు 16 లక్షల 30 వేల 815 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తూ కూటమి ప్రభుత్వం అద్వర్షణీయ కార్యక్రమాలను చేపడుతున్నదని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సౌమ్య పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్న కోటమీ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## హరిహర వీరమల్లుపై అసత్య ప్రచారం సరికాదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీర మల్లు చిత్రం చరిత్రను తెలియజేస్తూ సందేశాత్మకంగా ఉందని గడ్డంరాజు పేర్కొన్నారు. సినిమా రంగం చరిత్రలో ఎప్పుడు రాని విధంగా మొదటి రోజు 110 కోట్ల రూపాయలు హరి హర వీర మల్లు సినిమా కలెక్షన్లు సాధించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుంటే కొంతమంది కావాలని సినిమాపై అసత్య ప్రచారం చేయడం సరికాదని తెలిపారు. కోహినూరు వజ్రం చరిత్రను ఈ సినిమాలో తెలియజేశారని గడ్డం రాజు అన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి అందజేస్తూ కలియుగదాన కర్ణుడిగా పవన్ కళ్యాణ్ కీర్తి గడించారని పవన్ ళ్యాణ్"సినిమాలను చూడడమంటే పేద ప్రజల సంక్షేమం కొరకు మన వంతు సహకారం పవన్ కళ్యాణ్ సినిమాల ద్వారా అందించడమేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర నిధులతో తనదైన శైలిలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని రాబోవు రోజుల్లో పవన్ కళ్యాణ్ సినీ నిర్మాణ రంగంలో అడుగు పెట్టబోతున్నారని పవన్ కళ్యాణ్ బ్యానర్స్ పై మరిన్ని సందేశాత్మక చారిత్రాత్మకమైన సినిమాలు నిర్మించి తద్వారా వచ్చే ఆదాయాలను సమాజ అభివృద్ధికి ఖర్చు చేస్తానని పవన్ కళ్యాణ్ పేర్కొనటం వారి మానవత్వానికి నిదర్శనమని గడ్డంరాజు తెలిపారు.

## పేదల అభ్యున్నతి,రాష్ట్ర అభివృద్ధికై..చంద్రబాబు అడుగులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పేదల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం పనిచేస్తున్నారని మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ అన్నారు. మైలవరం డైనమిక్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మైలవరం పట్టణంలోని పెద్ద హరిజనవాడ లోని 95బూత్ లలో ఇంటింటికి తిరుగుతూ టీడీపి నాయకులు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న చేయబోయే సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు నేతలు వివరించారుఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీర్తిరాయునిగూడెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు.'

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆదేశాలతో ఇంటింటికీ వెళ్ళిన తెదేపా నేతలు.**

**కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సాధించిన విజయాలపై వివరణ.**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశాలతో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. తాజాగా మైలవరం మండలం కీర్తిరాయునిగూడెంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయ్ కుమార్ ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సాధించిన విజయాల గురించి ప్రజలకు వివరించారు. దార్శనీకులు సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోగమిస్తుందని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనకు, ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారనిపేర్కొన్నారు. అమరావతి పునఃనిర్మాణంతో మా ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పేదలకు పింఛన్ పెంచి ఇవ్వడం, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మల్లాది జేమ్స్, బూత్ కన్వీనర్ దొండపాటి యువరాజ్, శీలం సౌల్ రాజ్, పెద్ద కోటేశ్వరరావు, గద్దల సుబ్బారావు, రాజ్ కుమార్, సుధాకర్, మట్టకోయ సుందరం, బట్ట సాంబశివరావు, మల్లాది రత్తయ్య, చిన్న జమలయ్య, కోట నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ వ్యాలీతో యువతకు ఉజ్వల భవిష్యత్తు





**విజయవాడ/విసన్నపేట మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన క్వాంటమ్ వ్యాలీతో రాష్ట్రంతో పాటు దేశ ముఖచిత్రమే మారబోతోందని, దీంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కేశినేని ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ),ఆధ్వర్యంలో శనివారం విసన్నపేటలోని శ్రీ శ్రీనివాస మెగా జాబ్ మేళాను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు,ఆర్.డి.వో మాధురి.కె, ఎమ్మార్వో లక్ష్మీ కళ్యాణి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 20కుపైగా సంస్థలు పాల్గొన్నాయి. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలతో ఉద్యోగాలు ఇచ్చేందుకు సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. దాదాపు ఈ జాబ్ మేళాలకు రెండు వేల మంది యువతీయువకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ప్రతి ఇంటి నుంచి ఒక పారి శ్రామికవేత్త కావాలనే ఉద్దేశంతో సీడాప్ (ఎస్ఈఈ డీఏపీ) ద్వారా పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నేతృత్వంలోని స్వర్ణాంధ్రకు యు వతే రథసారథులు అని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిఒక్కరూ ఎంటర్ప్రెన్యూర్ దిశగా అడుగులేయాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా అంటేనే ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కు పేరుందని.. ఇక్కడి నుంచే ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. ఓ రైతు కుటుంబంలో జన్మించి ఐఏఎస్‌గా ఎదిగిన మన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, తూర్పు గోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో జన్మించి ఆర్.డి.వోగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న మాధురి వంటివారిని స్ఫూర్తిగా తీసు కొని ముందడుగు వేయాలని సూచించారు. తిరువూరు నియోజకవర్గంలో త్వరలో లెదర్ పరిశ్రమ ప్రారంభిస్తామన్నారు. జాబ్ మేళాలో ప్రతిఒక్కరికీ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నానని.. ఒకవేళ ఏదైనా కారణంతో ఉద్యోగం రాకపోయినా, నిరుత్సాహపడకుండా కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి కీలక నైపుణ్యాలు పరంగా సరిదిద్దుకొని కొత్త ఉత్సాహంతో తర్వాతి ఇంటర్వ్యూలకు, జాబ్ మేళాలకు హాజరుకావాలని సూచించారు. ఇందుకు తన సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ప్రతి మూడు నెల లకు ఒక సారి ఎన్టీఆర్ జిల్లాలోని ఒక నియోజకవర్గంలో కేశినేని ఫౌండే షన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎన్టీఆర్ వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈ జాబ్‌మేళాను నిర్వహించేందుకు అవకా శం కల్పించిన శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కి ధన్యవాదాలు తెలిపారు.

**యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి : ఎమ్మెల్యే కొలికపూడి**

రాష్ట్రంలో అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనను రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొందని, ఈ లక్ష్య సాధనకు వివిధ రకాల పాలసీలు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి తిరువూరు నియోజకవర్గంలో లెదర పరిశ్రమతో పాటు, రెండు మూడు పరిశ్రమలు తీసుకురావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువత మంచి ఉద్యోగాలు పొందేందుకు జాబ్ మేళాలు మంచి వేదికలని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించనున్నామని, యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొలికపూడి తెలిపారు

**తిరువూరులో ప్రతిభకు కొదవలేదు: ఆర్.డి.వో మాధురి**

తిరువూరు లో ప్రతిభకు కొదవలేదని.. అవకాశాలను అందిపుచ్చుకొని యువత కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలను చేజిక్కించుకోవలని ఆర్.డి.వో మాధురి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు ఉద్యోగావకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించరన్నారు. ఇంతమంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన కేశినేని ఫౌండేషన్, హాజరైన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి సీ. మధుభూషణ్ రావు, జాబ్ డిస్ట్రిక్ మేనేజర్ (సిడాప్ ) సుమలత, ఎమ్.పి.డి.వో చిన్న రాట్నాలు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, తిరువూరు ఏఎంసి చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనిత, విస్సన్నపేట మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సాయి చరణ్ యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే




**పెదపారుపూడి జులై 26 మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశుపోషకుల క్రెడిట్ ఇన్సూరెన్స్ అవసరాలపై సర్వేను ఆ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో స్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జి.వి.నరసింహారావు తమ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఉన్న గృహాలను సందర్శించి వారి వివరాలను సేకరిస్తున్నారు. ఆగస్ట్ నెల 31వ తేదీలోగా అన్ని గ్రామాల్లోనూ ఈ సర్వేను పూర్తి చేయాల్సి ఉందని ఈ సందర్భంగా డాక్టర్ నరసింహారావు తెలిపారు. ఈ సర్వే ప్రధాన లక్ష్యం రైతుల స్థితిగతులను తెలుసుకోవడం, వారి స్థితిగతులకు అనుగుణంగా ప్రభుత్వం నుండి రుణాల మంజూరు వంటి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం అన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదో స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని డాక్టర్ నరసింహారావు తెలిపారు.

## రొయ్యూరు పిఎసిఎస్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**తోట్లవల్లూరు జూలై 26 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రొయ్యూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా లుక్కా రేణుకారావు పదవీ బాధ్యతలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని సహకార సంఘాలకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీలను నియమించింది. ఈ మేరకు రొయ్యూరు సహకార సంఘం చైర్మన్ గా నియమితులైన లుక్కా రేణుకారావు, సభ్యులుగా లుక్కా శివనాగబాబు, మోర్ల వెంకటప్పయ్య శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎక్కడికి వెళ్ళినా కూటమి ప్రభుత్వానికి జై కొడుతున్న ప్రజలు : ఎమ్మెల్యే కాగిత



**పెడన, మేజర్ న్యూస్:** ఎక్కడికి వెళ్లినా కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులకు ప్రజలు జై కొడుతున్నారని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వెళుతుంటే సంతోషం వ్యక్తం చేస్తున్నారని నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఎన్నో వార్డు జోగానంద రావు కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది ప్రజా సంక్షేమ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఇంటింటికి తిరుగుతూ కరపత్రికలు పంపిణీ చేస్తూ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ వారికి ఇంకేమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నామన్నారు. పట్టణ సమస్య లపై మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే రూ. 2.2 కోట్లు ప్రకటించి వెంటనే మంజూరు చేశారని వెల్లడించారు.సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ సాధన కోసం, అలాగే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన సమగ్ర మంచినీటిపథకం కూడా త్వరలో నే మంజూరు కానుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలైన పెన్షన్ పెంపు, తల్లికి వందనం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలరావు, పూలబాబు, అబ్దుల్ ఖయ్యూం, వాహబ్ ఖాన్, వార్డు ఇంచార్జు యక్కల బసవ, పరసా జితేంద్ర, వీణం. శ్రీనివాస్,తమ్మా. భీమయ్య, కమ్మగంటి వెంకటేశ్వరరావు( బాబు), సేనాపతి అజయ్,టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీ-4 మార్గదర్శి సాత్వికు్ను అభినందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు





చల్లపల్లి, మేజర్ న్యూస్ : నవ్యాంధ్ర తొలి టీడీపీ ప్రభుత్వంలో విదేశీ విద్యానిధి పథకం ద్వారా చదువుకునిస్థిరపడి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు పీ-4 కార్యక్రమంలో మార్గదర్శిగా నిలిచిన చల్లపల్లి కి చెందిన మురారి సాత్వికు్ను అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానించారు. చల్లపల్లి గ్రామపం చాయతీ కార్యాలయంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.సాయిబాబు, ఎంపీడీవో ఏవి.రమణ, ఎంపీపీ కోట విజయరాధిక, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, ఈవో పివి. మాధవేంద్రరావు, వార్డుసభ్యురాలు వేముల సౌజన్యలు సాత్విక్ దం పతులను, తల్లిదండ్రులను అభినందించారు. జీవితంలో కష్టపడి చదువుకుని ఎదిగిన సాత్విక్ మూలాలు మరిచిపోకు ండా, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పేదవారికి చేయూత అందించాలనే ఆలోచనలో ముందుకు రావటం అభినం దనీయమని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. పూలమాలలు, దుశ్శాలువాలతో సాత్వికు్ను సన్మానిం చారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సార్వ ప్రణాళికలను క్షుణ్ణంగా పరిశీలించిన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాల యం కృషి విజ్ఞాన కేంద్రం యొక్క సార్వ కార్యచరణ ప్రణాళికను గురించి శాస్త్రవేత్తలుతో క్షుణ్ణంగా చర్చించి రైతుల దిగుబడి విశ్వవి ద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ శ్రీమన్నారాయణ పేర్కొ న్నారు. సమన్వయ కర్త డా డి సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ సీజన్ సంబంధించి వరి, మినుములు సంబంధించిన విత్తన ఉత్పత్తి వివరాలు, కార్యాలయం మెయిన్ గేట్ వివరాలు గురించి తెలియచేశారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో ఉన్న డెమో యూనిట్లు సందర్శించి వాటిని ఇంకా అభివృద్ధి చేయాలని విస్తరణ సంచాలకులు డా. శ్రీమన్నారాయణ సలహాలు సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఇంకా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జలదీశ్వరుని దర్శించుకున్న కోడి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు



ఘంటసాల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఘంటసాల లో వేంచేసియున్న శ్రీ జగదీశ్వర స్వామిని జలదీశ్వర స్వామిని ప్రస్తుత ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప బావమరిది కోడే శ్రీనివాస్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం కోడి శ్రేనివాస్ దంపతులకు స్వామివారి శేష వస్త్రము, జ్ఞాపికను అర్చకులు దాలిపర్తి చలపతిరావు అందించారు. వారితోపాటు జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకటరామకృష్ణ పాల్గొన్నారు.

# పీ-4 అమలులో నియోజకవర్గం ముందుండాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ-4 అమలులో అవనిగడ్డ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఈ సాయిబాబా అధ్యక్షతన పీ-4 సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణతో ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. జవాబుదారీతనం, అవినీతి రహితంగా విధులు నిర్వహించాలన్నారు. దాతల ఔదార్యం చాటి చెప్పటంలో గోప్యత, దాపరికం లేకుండా గౌరవించాలన్నారు. పీ-4 ప్రోగ్రాంలో బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతల స్ఫూర్తిని వ్యాప్తి చేసి లక్ష్య సాధనకు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం సామాజిక ఉద్యమంలా సత్ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదవారి కన్నీరు తుడవటం లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓలు మరియాదేవి, సుధా ప్రవీణ్, తహసీల్దార్లు వీరాంజనేయ ప్రసాద్, సౌజన్య కిరణ్మయి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పంచాయతీ పరిధిలోని సింహాద్రి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించి పథకాల అమలులో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అని ప్రజలకు తెలుగుదేశం నేతలు స్పష్టం చేశారు సంవత్సరం కాలంగా కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి ఎంతగానో అభివృద్ధి సాధించిందని రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్య లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నేతలు అన్నారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, మండలి రామ్మోహన్ రావు,కంచర్ల ఆనంద్, బచ్చు హనుమాన్,మెరుగు సోమిరెడ్డి, నాగిడి రాంబాబు, బచ్చు కృష్ణారావు, అడపా నాగరాజు, జటావత్తు శ్రీను, గాలం శ్రీను,అడపా సుబ్బయ్య, కమ్మిలి



సుబ్రమణ్యం, నందూరి రమేష్,నందూరి సాంబయ్య,జరుగు రాంప్రసాద్, జరుగు నరేష్, జరుగు చిన్ని ముళ్ళపూడి పోతురాజు,ముళ్ళపూడి నాగేశ్వరరావు, ముళ్ళపూడి ప్రశాంత్ కుమార్, వేల్పుల నాగులు, దొంతుబోయిన శ్రీను, ఆవుల కిరణ్, ఆవుల చైతన్య,గాలం లంకబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

**అంగులూరు గ్రామంలో రూ.32 లక్షలతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎంపీ వల్లభనేని బాలసౌరి**

**గ్రామ పర్యటనలో ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికిన ప్రజలు**

**సోదరుడు బాలసౌరి సహకారంతో ప్రజల సుదీర్ఘ సంస్థలు పరిష్కరిస్తా:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**గుడ్లవల్లేరు జులై 26 మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. ప్రజల తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి 6 వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్ హెచ్ పిసి సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసౌరి ప్రారంభించారు.పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కృషి చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో 6వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని, ఈ ప్రాజెక్టును ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ బాలసౌరి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటుగా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదన రూపొందించినట్లు ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం తిరుపతి ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభం అవుతుందని ఎంపీ బాలసౌరి వెల్లడించారు. 18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, బైపాస్ రోడ్డు సమస్య ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారు.



గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ సోదరుడు ఎంపీ బాలసౌరి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గ్రామ పర్యటనలో పాల్గొన్న ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొనగా వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ భారతరత్న అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవి కుమార్, ఉపసర్పంచ్ త్రిపురనేని సురేష్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి కుమార్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాయన పుష్పావతి, పోలవరపు వెంకటరావు, కొడాలి రామరాజు, శాయన ప్రసాద్, బొప్పన శివప్రసాద్, పామర్తి సత్యబాబు, మురాల నరేష్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, కాగిత నరేంద్ర, చాపరాల రాజా, పాలేటిఆంజనేయులు,ఈడే మోహన్, తుమ్మపూడి చంద్రశేఖర్, నిమ్మగడ్డ శశికళ, దివ్య చౌదరి, కరీమ్, కంచర్ల సుధాకర్, జనసేన పార్టీ నాయకులు గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు తోట చిన్నారి, పేర్ని జగన్, అంగలూరు గ్రామ టిడిపి నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర రావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అనగానీ లీలా కృష్ణ, టిడిపి ప్రముఖులు చిట్టిబాబు, బొర్ర ధన కోటేశ్వరరావు, పెద్దిబోయిన లక్ష్మీనరసింహరాజు, త్రిపురనేని కృష్ణ కిషోర్, ఘంటసాల వెంకటేశ్వరరావు, చప్పిడి వీర బ్రహ్మేశ్వరరావు, పంది సుబ్రహ్మణ్యం, బండి శ్రీకాంత్, బుచ్చిబాబు, శ్రీనాథ్, మామిడి బాబురావు, చిలుముల ఫణి, ఓగిరాల రంగారావు, అర్జున్ రావు, మండల అధికారులు ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ ఎజెఎల్ నరసింహారావు, పంచాయతీ రాజ్ జెఇ నాగేశ్వరరావు, కార్యదర్శి ఎలీషారావులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కొండేటి మరణం తీరని లోటు

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి ప్రసాదరావు తీరని లోటుని జడ్పిటిసి తుమ్మల మురళి కృష్ణ పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ ప్రసాద రావు కుమారులు బసవయ్య, పవన్, చరణ్ కుటుంబ సభ్యులను జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ నేత పడమట వీర కుమార్ లు మరణానికి గల కారణాలు తెలుసుకొని విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని చెప్పి పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ సర్పంచ్ కొండేటి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నేతలు పడమటి వీరకుమార్, తాతినేని వెంకట కృష్ణారావు, దోనేపూడి ప్రసాద్, తాతా రాజా, పిచ్చేశ్వరరావు, శివాజీ, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## కీ. శే. ప్రగడ కోటయ్య అడుగుజాడల్లో చేనేతల నడవాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** చేనేతల ముద్దుబిడ్డ, చేనేత ఉద్యమ పితామహుడు, చేనేతల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మాజీ రాజ్యసభ సభ్యుడు కీ.శే. ప్రగడ కోటయ్య అని, ఆయన 111 వ జయంతిని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అందే జగదీష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఘంటశాల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడు అందె జగదీష్ మాట్లాడుతూ కీ.శే. ప్రగడ కోటయ్య ప్రభుత్వాల మీద ఎన్నో పోరాటాలు చేసి, చట్ట సభలలో పోరాటాలు చేసి చేనేతలకు ఎన్నో రకాలుగా మేలు చేశారన్నారు. మనమంతా ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన చూపించిన అడుగు జాడల్లో నడుస్తూ, ఉద్యమాలు చేసైనా చేనేతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి, చేనేత నాయకులు వుడతా చిత్తరంజన్ సాయి, అక్కల లీలాప్రసాద్, నందం పవన్ కుమార్, సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొని ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

## వీవర్స్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పథకాల కంటే రాష్ట్ర పాలన బాగుండాలని మహిళలు స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటమే ముఖ్యం అని స్పష్టం చేశారు. అవనిగడ్డ వీవర్స్ కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వ ర్యంలో జరిగింది. చిట్టిబాబు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి చేసి సైబ రాబాద్ నిర్మించిన చంద్రబాబుతోనే అమరావతి, పోలవరం నిర్మాణం సాధ్య మని మహిళలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్ చందన రంగారావు రాసిన శ్రీనివాసరావు మొగల్ మొరా ద్, ప్రకాశం, అడపా వెంకటేశ్వరరావు, బడే సుబ్బారావు లుక్క శ్రీనివాస్, తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సభ్యులతో సమావేశం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల మేయర్ చాంబర్లో శనివారం ఉదయం నూతనంగా ఏర్పడిన స్టాండింగ్ కమిటీ సభ్యులతో మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమావేశం నిర్వహించారు. జులై 28, 2025 న జరగబోవు స్టాండింగ్ కమిటీ సమావేశం ఎజెండా పై ఈ సమావేశంలో సమీక్షించారు. నూతనంగా ఏర్పడిన స్టాండింగ్ కమిటీ సభ్యులను మేయర్ సన్మానించారు. స్టాండింగ్ కమిటీ సభ్యులందరూ స్టాండింగ్ కమిటీ చైర్మన్, మేయర్ రాయన భాగ్యలక్ష్మిను సన్మానించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు అలంపూర్ విజయలక్ష్మి, మహమ్మద్ రెహానా నహీద్, పుప్పల నరస కుమారి, శీరం శెట్టి పూర్ణచంద్రరావు, షేక్ రహమతున్నీసా, వుద్దంటి సునీత పాల్గొన్నారు.

# పంట పొలాలు మునిగిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలి






## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, గుండేరు డ్రైన్ వలన పంట పొలాలు మునిగిపోకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం మంత్రి మచిలీపట్నం మండలంలోని చిన్నాపురం గ్రామంలోని గుండేరు డ్రైన్ లో జెసిబి తో గుర్రపు డెక్క తొలగించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నాపురం గ్రామ రైతులు మంత్రి వద్దకు వచ్చి మాట్లాడుతూ గుండేరు డ్రైన్ పై ఉన్న పాత వంతెనను పూర్తిగా తొలగించ లేదని, కొత్త వంతెన కింద క్రాస్ బండలు అలాగే ఉన్నాయని, గుర్రపు డెక్క తొలగించకపోవడం వలన పై నుండి వచ్చే వరద నీరు సరిగా ప్రవహించడం లేదని, గతంలో వరదలు వచ్చి చుట్టుపక్కల గల పంట పొలాలు మునిగిపోయి నష్టపోయామని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం మంత్రి వెంటనే స్పందించి మాట్లాడుతూ రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, పాత మంతెనను తొలగించేందుకు 25 లక్షల రూపాయలు ఇదివరకే మంజూరు చేశామని, ఆ నిధులతో దానిని తొలగించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే క్రేన్ వచ్చి వెళ్లిందని రైతులకు వివరించారు. ప్రధాన వంతెన కింద ఉన్న క్రాస్ బండలు కూడా తొలగించేందుకు ఎంత ఖర్చవుతుందో అంచనాలు రూపొందించాలని మంత్రి డ్రైనేజీ ఇంజనీర్లకు సూచించారు. ఆ క్రాస్ బండలు తొలగించేందుకు దాదాపు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఇంజనీర్లు మంత్రికి వివరించారు. గుండు పాలెం, చిన్నాపురం, చిన్న యాదర పెద్ద యాదర గ్రామాల్లో ఉన్న డ్రైన్‌లలో ఈ సంవత్సరం రెండుసార్లు పూడికలు, గుర్రపుడెక్కలు తొలగించేందుకు ప్రభుత్వం 42 లక్షల రూపాయలను మంజూరు చేసిందని, ప్రస్తుతం 9 లక్షల రూపాయల వ్యయంతో చిన్నాపురం గుండేరు డ్రైన్ లో పూడికలు, గుర్రపు డెక్కలు తొలగింపు కార్యక్రమం చేపట్టామణి డ్రైనేజీ ఇంజనీర్ మంత్రికి వివరించారు. తదనంతరం మంత్రివర్యులు గుండేరు డ్రైన్ పై ఉన్న కొత్త వంతెన కింద ఉన్న క్రాస్ బండలు తొలగింపుకు తక్షణమే అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని తన వద్దకు రావాలని ఇంజనీర్లకు సూచించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జలవనరుల శాఖ కేసి డివిజన్ ఈఈ రవికిరణ్, డి ఈ అపర్ణ, డ్రైనేజీ డిఈ జె.బి. నాయక్, ఏఈలు నజ్మారాణి, హరీష్ మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, కోన నీటి సంఘం అధ్యక్షులు కేశన రమేష్ బాబు, చిన్నాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పినిశెట్టి నిరంజన్ రావు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో రెడ్ డే సెలబ్రేషన్స్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో సందర్భంగా రెడ్ డే ను ఎల్ కె జి, యు.కె.జి చిన్నారులు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముఖ్య అతిధిగా డైరెక్టర్ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు, టీచర్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ చిన్నారులతో ముచ్చటిస్తూ మానవ జీవనంలో, ప్రకృతిలో ఎరుపు రంగు ప్రాధాన్యత, ప్రయోజనాలు గురించి చిన్నారులకు వివరించారు. విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులు ధరించి, అవే రంగు పుష్పాలు, జీవాలు, పండ్లు సేకరించి ప్రదర్శించారు. వాటి రూపాలను విచిత్ర వేష దారణలతో వివరించారు. ఎరుపు రంగుకు సంబంధించిన రైమ్స్ నృత్య రూపకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొన్నారు.

# రామానగరంలో సుపరిపాలనకు తొలి ఏడాది



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. చల్లపల్లి మండలం రామానగరం 82వ బూత్ లో సుపరిపాలనకు తొలి ఏడాది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు కృషిచేస్తోందన్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగాల కల్పన, పీ4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని వివరించారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా అగస్టు 15వ తేదీ నుంచీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, టీఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రావి చిట్టి, వాణిజ్యం విభాగం నేత ఘంటసాల కన్నయ్య, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, లీగల్ సెల్ నాయకులు కొడాలి మురళి, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, క్లస్టర్ ఇంఛార్జి మల్లంపల్లి శివరామకృష్ణ, నీటిసంఘం అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు, నేతలు బోలెం సాయిబాబు, బి.కనకదుర్గ, షేక్ నభీ ఘోరి, దిల్షాద్ నజరానా, కోట సత్యనారాయణ, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొంతమంది టీడీపీ శ్రేణుల తీరే వేరు




**జగ్గయ్యపేట జులై 26 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మార్కెట్ యార్డ్ చైర్మన్‌ల ప్రకటన వివరాలను అందజేశారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కానీ జగ్గయ్యపేట మార్కెట్ యార్డుకు చైర్మన్ నేనే అంటూ కారుకి చైర్మన్ హోదాలో కలిగిన బోర్డు పెట్టడం పలువురిని విస్మయానికి గురిచేసింది. శనివారం వివిధ మాధ్యమాల ద్వారా హల్చల్ అవుతుంది. జగ్గయ్యపేట మార్కెట్ యార్డు ఎస్సీలకు కేటాయించారని అయినా ప్రభుత్వం ఓసీలకు ఇవ్వడంపై ఎస్సీ వర్గాలు వివిధ మాధ్యమాలలో స్థానిక ఎమ్మెల్యే పై వ్యతిరేకంగా కోర్టులో రిప్ పిటిషన్ వేయడం జరిగింది. కోర్టు ఎస్సీలకే ఇవ్వాలని ప్రకటించిందని ప్రకటన చేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీకి చెందిన కొటారి సత్య ప్రసాదు తన వాహనానికి చైర్మన్ బోర్డు పెట్టుకొని తిరగటం ఆశాస్పదంగా ఉందని పలువురు దళిత మేధావులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా బోర్డు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## కుమార్తె పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి బీసీ నాయకులు వేముల అర్జునరావు తన కుమార్తె వేముల హిమవర్ష పుట్టినరోజు సందర్భంగా కుమార్తె చదువుకున్న విద్యాసంస్థ శ్రీ విజయా అకా డమీలో ఆయాలకు చీరలు పంపిణీ చేశారు. హిమవర్ష విజయా అకాడమీలో విద్యాభ్యాసం అనంతరం ఉన్నత చదువులు చదివి ప్రస్తుతం ఉద్యోగం చేస్తోంది. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని చేతులమీదుగా ఆయాలకు అర్జునరావు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఈ వేముల శేషగిరిరావు, టీడీపీ నేత వేముల హరికృష్ణ, వేముల నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థుల బాధ్యత తీసుకున్న రాం ప్రదీప



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, కోదూరులో ఐదవ తరగతి చదువుతున్న కాకాటి మీనాక్షి, మూడవ తరగతి చదువుతున్న మోదుగు వైష్ణవ నందన్ బాధ్యతను తీసుకుంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రాం ప్రదీప్ శని వారం తెలిపారు. వారు చదువులో ముందుకు సాగేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదే విధంగా కరోనా సమయంలో ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ సహకారంతో పది మంది చిన్నారులకు సుమారు 50లక్షల రూపాయల విలువ చేసే అత్యంత అరుదైన గుండెకు సంబంధిం చిన శస్త్ర చికిత్సలను ముంబైలో చేయించారు. 15ఏళ్ల నుంచి వేసవిలో విద్యార్థులకు ఉచితంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ తం `గతులు నిర్వహిస్తున్నారు. తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ బాధితుల కో సం తొలి సారి ప్రత్యక్షంగా స్పందించిన వ్యక్తిగా ఆయన పేరు పొందారు. ప్రస్తుతం జన విజ్ఞాన వేదిక ఎన్.టీ.ఆర్ జిల్లా కార్యదర్శిగా రాం ప్రదీప్ ఉన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999